ప్రజాశక్తి
శనివారం 18 అక్టోబర్ 2025 5 అనంతపురం

రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

చినుకు జాడ 'కరువు'

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాష్ట్రమంతటా ఈఏడాది విస్తారంగా వర్షాలు పడ్డాయి. ప్రధాన నదులన్నీ పెద్దఎత్తున ప్రవహించాయి. అయితే అనంతపురం జిల్లాలో మాత్రం చినుజాడ 'కరువు' అయింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు చూస్తే ఒక్క ఆగస్టు నెలలో మాత్రమే అధిక వర్షపాతం పడింది. తక్కిన అన్ని నెలల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో జూన్, జులై, సెప్టెంబరు మాసాల్లో వర్షాభావం నెలకొంది. ఇక రబీ ఆరంభమైన అక్టోబరులోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ఈ ప్రభావం పంటల సాగుపై పడింది.

ఆగస్టులో ఒక్కటే అధికం

సీజన్ ఆరంభమైనప్పటి నుంచి చూస్తే జూన్ నెలలో సాధారణ వర్షపాతం 61.2 మిల్లీమీటర్లు అయితే 47.9 మిల్లీమీటర్లు మాత్రమే వర్షపాతం నమోదయింది. 21.7 శాతం వర్షపాతం లోటుంది. ఇక జులై నెలలో సాధారణ వర్షపాతం 64.3 మిల్లీమీటర్లకుగానూ 34.7 మిల్లీమీటర్లు మాత్రమే పడింది. అంటే సాధారణ వర్షపాతం కంటే 46 శాతం తక్కువ పడింది. జిల్లాలో ఖరీఫ్ పంటల సాగుకు జులై నెల అత్యంత కీలకమైంది. ఈ నెలలో పదునయితే రైతులు పంటలు సాగు చేసుకుంటారు. కాని కీలకమైన ఈనెలలో వర్షపాతం పడకపోవడంతో సాగు విస్తీర్ణం చాలా వరకు తగ్గింది. ఇక ఆగస్టు నెలలో ఖరీఫ్ విత్తన సాగు ముగిసింది. ఈనెలలో పెద్దఎత్తున వర్షాలు పడ్డాయి. ఈ నెలలో సాధారణ వర్షపాతం 84.4 మిల్లీమీటర్ల అయితే 165.9 మిల్లీమీటర్లు నమోదయింది. అంటే సాధారణం కంటే 96.6 శాతం అధికంగా పడింది. ఇక సెప్టెంబరులో సాధారణ వర్షపాతం 111.6 మిల్లీమీటర్లు అయితే 87 మిల్లీమీటర్లు పడింది. అంటే సాధారణం కంటే 22.1 శాతం వర్షపాతం లోటుంది. ఖరీఫ్ సీజన్ మొత్తం జూన్ నుంచి సెప్టెంబరు వరకు 321.5 మిల్లీమీటర్లుకుగానూ 335.6 మిల్లీమీటర్లు పడింది. మొత్తంగా చూసినప్పుడు సాధారణ వర్షపాతం నమోదయినట్టుగా కనిపిస్తోంది. కాని నెలల వారీగా చూసినప్పుడు తేడాలు అధికంగానున్నాయి. మొత్తం సీజన్‌లో సాధారణ వర్షపాతంగా కనిపించడంతో ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించే అవకాశాల్లేవని రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు.

ఆగస్టులో ఒక్కటే అధికం
అన్ని మాసాల్లోనూ వర్షాభావమే

రబీలోనూ వర్షాభావమే

రబీలోనూ జిల్లాలో వర్షాభావ పరిస్థితులే నెలకొన్నాయి. అక్టోబరు నెలలో సాధారణ వర్షపాతం 68.4మిల్లీమీటర్లు పడాల్సి ఉండగా 28.4 మిల్లీమీటర్లు మాత్రమే పడింది. 58.5 శాతం తక్కువ పడింది. దీంతో ఈ సీజన్‌లోనూ పంటలసాగుపై ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెలలో కేవలం నాలుగు మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదయింది. తక్కిన అన్ని మండలాల్లోనూ వర్షాభావ పరిస్థితులే నెలకొని ఉన్నాయి.

గుంతల రోడ్లు బాగు చేయండి..

సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి
సప్తగిరి సర్కిల్‌లో వరినాట్లు వేసి నిరసన

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురంలోని గుంతల రోడ్లను బాగు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో గుంతలు పడిన రోడ్డులో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం నగరంలో ప్రధాన కూడళ్లలో రోడ్లు గుంతలమయమై రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని, క్షతగాత్రులుగా మిగిలుతున్నారని తెలిపారు. కొత్త వాహనాలు కూడా రిపేర్లకు వచ్చి ప్రజలు ఆరోగ్యంగా ఆర్థికంగా అన్ని విధాలుగా నష్టపోతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజన్లు, పోలీసు వాహనాలు వెళ్లాలంటే కూడా ఇలా ప్రధాన కూడళ్లన్ని గుంతల రోడ్లు, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రమాదాలు జరుగుతున్న అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రెండు రోజుల క్రితం రామ్‌నగర్ వద్ద గుంతలను తప్పించబోయి ప్రమాదవశాత్తు కింద పడి భార్యాభర్తలకు తీవ్ర గాయాలై భార్య మృతి చెందడం బాధాకరమన్నారు. నెలరోజుల క్రితం సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనే పేరుతో అనంతపురంలో నిర్వహించిన సభకు ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం, మంత్రులు అధికారులు స్టార్ హోటల్‌లో బస చేస్తారని లక్షలాది రూపాయలతో సప్తగిరి సర్కిల్ దగ్గర రోడ్డు వేశారన్నారు. అయితే నెలరోజులు తిరగకముందే రోడ్డు పూర్తిగా పాడై గుంతలు ఏర్పడ్డాయని వాపోయారు. నాసిరకంగా రోడ్లు వేసిన కాంట్రాక్టర్ పైన కేసులు పెట్టి, బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. ఓవైపు నగర ప్రథమ పౌరుడు మేయర్‌కు చెందిన దుకాణం, మరోవైపు మున్సిపల్ కౌన్సిల్లో ప్రతిపక్షంగా ఉన్న కార్పొరేటర్ వ్యాపార సముదాయాలు, ఇంకొక వైపు సనాతన ధర్మం పేరుతో తిరుగుతూ, ప్రశ్నించడానికి పుట్టిన పార్టీగా చెప్పుకునే వారి కార్యాలయం ఉన్న రోడ్డులోనే రోడ్లు ఇలా ఉంటే ఎలా..? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పట్ల స్పందన ఏమాత్రం లేదని విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ ఎప్పుడూ నగరంలోని డివిజన్‌ల్లో పర్యటించిన పాపాన పోవడం లేదన్నారు. ఆఫీసులో ఎప్పుడు ఉంటారో ఎప్పుడు ఉండరో కూడా తెలియని పరిస్థితి ఉందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి నగరంలో పాడైపోయిన రోడ్లను బాగు చేయకుంటే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, మసూద్, ఇర్ఫాన్, నగర కమిటీ సభ్యులు ఎన్టీఆర్ సీనా, రాజు, గఫూర్, ఎర్రిస్వామి, రామాంజినమ్మ, ప్రజా సంఘాల నాయకులు ఇస్మాయిల్, శంకర్, శంషాద్, హాజీ వలీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

2027 మార్చిలోగా తుమకూరు- రాయదుర్గం రైల్వే లైన్ పూర్తి

కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న

ప్రజాశక్తి - మడకశిర టౌన్

దక్షిణ భారతదేశంలో రూ. 47 వేల కోట్లతో 3800 కిలోమీటర్ల రైల్వే లైన్ పనులు జరుగుతున్నాయని రాయదుర్గం, తుమకూరు రైల్వే లైన్ పనులను 2027 మార్చి లోగా పూర్తి చేస్తామని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న వెల్లడించారు. మడకశిర ప్రాంతంలో జరుగుతున్న తుంకూర్ రాయదుర్గం రైల్వే లైన్ నిర్మాణ పనులను ఆయన హిందూపురం ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామితో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ రైల్వే లైన్ పరిధిలో 14 రైల్వే స్టేషన్లు వస్తాయని అందులో మడకశిర ప్రాంతంలో రెండు రైల్వేస్టేషన్లు వస్తాయని చెప్పారు. తుమకూరు – దావణగెరె రైల్వే లైన్ పనులను కూడా 2027 జూన్ జూలై నాటికి పూర్తి చేస్తామన్నారు. ఈ రైల్వే లైనుకు సంబంధించిన సర్వే, భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. ఈ రైల్వే లైన్ ఏర్పాటుతో శిర, హిరియూర్ కు కూడా రైల్వే సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. హిందూపురంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగే విధంగా ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, ఐదు మండలాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు

ఇల్లు కోల్పోయిన బాధితులు మంత్రికి వినతి : రైల్వే లైన్ నిర్మాణం కోసం ఇల్లు పోగొట్టుకున్న బాధితులు కేంద్ర మంత్రి సోమన్నను కలిసి తమకు న్యాయం చేయాలని కోరారు. శుక్రవారం రైల్వే లైన్ నిర్మాణ పనులను పరిశీలనలో భాగంగా హిందూపురం రోడ్డు మైనార్టీ కాలనీ వద్ద పరిశీలిస్తూ ఉండగా మైనార్టీ కాలనీకి చెందిన మహిళలు మంత్రిని కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. గత సంవత్సర క్రితం వచ్చిన సందర్భంగా కూడా మంత్రికి ఇల్లు కోల్పోయిన వారికి పునరావసం కల్పించాలని కోరుకొన్న ప్రయోజనం లేకపోవడంతో మరోమారు మంత్రికి ఈ సందర్భంగా విన్నవించారు. అయితే మంత్రి జిల్లా ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా బాధితులకు న్యాయం చేయాలని సూచించి వెళ్లిపోయారు. దీంతో బాధితులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న

టపాసులు అక్రమంగా విక్రయిస్తే చర్యలు : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలో నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా టపాసులు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్పీ పి.జగదీష్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. శాశ్వత, తాత్కాలిక లైసెన్సు కలిగిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా విక్రయించాలన్నారు. తాత్కాలిక లైసెన్సుదారులు ప్రభుత్వ యంత్రాంగం సూచించిన బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేగాకుండా దుకాణాల వద్ద నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. 18ఏళ్లలోపు పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. ఇకపోతే దీపావళి పర్వదినాన్ని ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు టపాసులు కాల్చాలన్నారు. ఇళ్లలోపల కాకుండా బయట ఖాళీ ప్రదేశాల్లో బాణాసంచా కాల్చాలన్నారు.

వృద్ధాశ్రమం కోసం జోలె పట్టిన సినీ ఫైట్‌మాస్టర్లు

ప్రజాశక్తి-నార్పల

మండల పరిధిలోని కురగానపల్లి గ్రామంలో చంద్రశేఖర్‌రెడ్డి, స్రవంతి దంపతులు నిర్వహిస్తున్న చెన్నకేశవ వృద్ధాశ్రమ నిర్వహణ కోసం సినీ ఫైట్ మాస్టర్లు రామ్, లక్ష్మణ్ సోదరులు శుక్రవారం జోలె పట్టారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని దుకాణాలు, ఇళ్ల వద్దకు వెళ్లి జోలే పట్టి చందాలు వసూలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని..గొప్ప మనసుతో ఎంత ధాతృత్వం చాటుకున్నామన్నదే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్తలు గవ్వల శివశంకర్, కెఎల్ఎన్ ప్రసాద్, ఈడిగ శ్రీధర్, గొల్ల చంద్ర, లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, గంజిగుంట రామకృష్ణ, శివుడు, తదితరులు పాల్గొన్నారు.

చందాలు వసూలు చేస్తున్న రామ్ లక్ష్మణ్ సోదరులు

గుంతకల్లులో సినీతారల సందడి

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శుభప్రదం మెగా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖ సినీ నటీమణులు ఐశ్వర్యా రాజేష్, రీతికానాయక్ తమ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగారిబ్బన్ కత్తిరించి షాపింగ్ మాల్ ప్రారంభించారు. తర్వాత జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సినీ తారలు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో మొట్టమొదటిగా గుంతకల్లులో శుభప్రదం మెగా షాపింగ్ మాల్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. అధునాతన కలెక్షన్స్‌తో నిత్య నూతన వెరైటీ లతో శుభప్రదం మెగా షాపింగ్ మాల్ పేరు గాంచిందన్నారు. అనంతరం మాల్‌లో కలియతిరిగి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ నంగినేని భవాని, శుభప్రదం మెగా షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ అల్లక సత్యనారాయణ, అలియాస్ సత్యబాబు, ఎంబిఎ కళాశాల కరస్పాండెంట్ ఓంకరప్ప, బిజెపి జిల్లా నాయకులు పశువుల హరిహరనాథ్, తదితరులు పాల్గొన్నారు.

చీరలను పరిశీలిస్తున్న సినీతారలు

'కెటిఎస్'తో అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, విశాఖపట్నానికి చెందిన సీఎస్సీ ఇండియా కంపెనీకి మధ్య శుక్రవారం అవగాహన ఒప్పందం జరిగినట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ సునీల్ తెలిపారు. విశాఖపట్నం కంపెనీ సీనియర్ కన్సల్టెంట్ రామ్మోహన్‌రావు, ప్రిన్సిపాల్ పరస్పరం అవగాహన పత్రాన్ని అందుకున్నారు. ఈ ఒప్పందం వల్ల కళాశాల విద్యార్థులకు సీఎస్సీ కంపెనీ, ఇంటర్న్‌షిప్‌లు అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా కోర్సులను నేర్చుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఫరీషాపిర్దోష్, కిరణ్, బాలా నరసింహులు, బాబు, అమీర్ హుస్సేన్, గోవర్ధన్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాన్ని అందుకుంటున్న కళాశాల, కంపెనీ ప్రతినిధులు

టైర్‌పగిలి బస్సు దగ్ధం

ప్రయాణికులు క్షేమం

ప్రజాశక్తి - అనంతపురం

అనంతపురం జిల్లా పరిధిలోని గార్లదిన్నె వద్ద శుక్రవారం తెల్లవారుజామున ప్రయివేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం అయింది. బస్సు టైర్ పగలడంతో జరిగిన ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయింది. 29 మంది ప్రయాణికులతో బెంగుళూరు నుంచి రాయచూరికి వెళుతున్న ఈ బస్సు గార్లదిన్నె సమీపంలోని తలగాసిపల్లి క్రాస్ వద్ద టైర్ పగిలింది. దీంతో బస్సుకు మంటలు వ్యాపించాయి. వెంటనే బస్సులో ఉన్న వారందరూ కిందికి దిగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో బస్సు కాలిపోయింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ మహ్మద్‌గౌస్ సంఘటనాస్థలాన్ని సందర్శించారు. ఆగ్నిమాపక సిబ్బంది సాయంతో మంటలు ఆర్పారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

బస్సుకు వ్యాపించిన మంటలు

విద్యుత్ కార్యాలయం దగ్గర నిరసన తెలుపుతున్న విద్యుత్ కార్మికులు, మద్దతు తెలుపుతున్న సిపిఎం, సిఐటియు అనుబంధ సంఘాల నేతలు

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-పామిడి

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, మండల కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక బిసిసి రోడ్డులోని విద్యుత్ కార్యాలయం వద్ద సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వీరి నిరసనకు సిపిఎం అనుబంధ సంఘాలు నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపాలునాయక్, నాగేంద్రప్రసాద్, సుంకన్న, ఇబ్రహీం, శ్రీనివాసులు, షాదిక్‌వలి, పవన్, శ్రీధర్, నర్సింగా, షేక్షా, నాగరాజు, సుదర్శన్, దుర్గ, సిపిఎం అనుబంధ సంఘాలు, ఎపి రైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం, నాయకులు హరికుమార్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి రిలే నిరాహార దీక్షలు

క్షవర వృత్తిదారుల సంఘం నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

కార్పొరేట్ సెలూన్ దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21 నుంచి పట్టణంలో రిలే నిరహార దీక్షలు చేపట్టనున్నట్లు క్షవర వృత్తిదారులు సంఘం జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక హంపిరెడ్డి భవనంలో పట్టణ క్షవర వృత్తిదారుల సంఘం ఉపాధ్యక్షుడు అజయ్ అధ్యక్షతన పట్టణ కమిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వృత్తిదారుల జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ, కార్యదర్శి సూరి మాట్లాడుతూ సంప్రదాయ మంగళ వృత్తిని బతికించాలన్నారు. భవిష్యత్తులో కార్పొరేట్ మంగళ షాపులు ఇతర మతాల, కులాల వారు నిర్వహించరాదన్నారు. 45 రోజులుగా వివిధ రూపాల్లో నిరసనలు చేసినా అధికారుల్లో స్పందన లేదన్నారు.

ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు తమ కష్టాలు, బాధలను అర్థం చేసుకుని కార్పొరేట్ షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 21న ఉదయం మున్సిపల్ కార్యాలయం దగ్గర దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. దీక్షలకు అన్ని దళిత, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, వృత్తిసంఘాలు మద్దతు ఇచ్చి ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సాయి, శివ, మురళి, శంకర్, నవీన్, అంజి, రమేష్, సురేంద్రచంద్ర, సోమశేఖర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న క్షవర వృత్తిదారుల సంఘం నాయకులు

మార్చి చివరి నాటికి 2300 టిడ్కో ఇళ్లు

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి అనంతపురం కలెక్టరేట్

వచ్చే మార్చి చివరి నాటికి అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 2300 టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం నగర శివారులోని చిన్మయనగర్‌లో ఉన్న టిడ్కో ఇళ్ల నిర్మాణాలను మున్సిపల్, టిడ్కో, హౌసింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులు వీటిపై సరైన సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చెప్పిన పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. దీనిపై ఎందుకు నాకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు ఇప్పుడు జరిగేందుకు అవకాశం లేదని, అలా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. 2019 నుంచి 24 వరకు జగన్‌రెడ్డి టిడ్కో ఇళ్లను పూర్తిస్థాయిలో నాశనం చేశారన్నారు. 2014 నుంచి 19 మధ్య కాలంలో ఎంతవరకు ఇళ్ల నిర్మాణం జరిగిందో అక్కడే ఆగిపోయాయన్నారు. కనీసం ఒక డ్రెయిన్‌గానీ, ఒక్క కిటికీ కూడా కొత్తగా తగిలించలేదన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మొత్తం 48 బ్లాక్ లతో ఇళ్ల నిర్మాణం చేపట్టామని.. ఇందులో 27 బ్లాక్‌లు పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్, ఎపి టిడ్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధారాణి, ఇంజనీర్లు శేఖర్, అవినాష్, భారతి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, జయరాం నాయుడు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల పరిశీలనలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

వృథాగా పోతోన్న నీరు

పైప్‌లైన్ లీకేజీ

వృథాగా పోతోన్న తాగునీరు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గంలోని కణేకల్లు రోడ్డు విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం పైప్‌లైన్ పగిలిపోయింది. దీంతో నీరు ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. గుమ్మగట్ట మండలానికి పిఎబిఆర్ నుంచి శ్రీరామిరెడ్డి రక్షిత తాగునీరు సరఫరా చేసే పైప్‌లైన్ పట్టణంలోని విద్యుత్ కార్యాలయం మీదుగా వెళ్లింది. ఈనేపథ్యంలో విద్యుత్ కార్యాలయం వద్ద పైపు పగిలిపోవడంతో పెద్దఎత్తున నీరు వృతాగా పోతోంది. సమాచారం తెలిసిన వెంటనే పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపడుతున్నట్లు సూపర్‌వైజర్ చక్రి తెలిపారు.

ఎగసి పడుతున్న నీరు

ప్రజాశక్తి
www.prajasakti.com

వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-యల్లనూరు

మెడికల్ కళాశాలలను ప్రవేటీకరించడాన్ని నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త సాకే శైలజానాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కాలేజీల పిపిపి విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానం అమలైతే పేద, మధ్య తరగతి విద్యార్థులు మెడికల్ కోర్సు చేయాలంటే రూ.లక్షలు వెచ్చించాల్సి వస్తుందన్నారు. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి పద్మావతి, జడ్పిటిసి భోగాతి విజయ్ ప్రతాప్‌రెడ్డి, మండల కన్వీనర్ శివశంకర్, బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, బికెఎస్ జడ్పిటిసి భాస్కర్, నాయకులు సుబ్బయ్య, ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, సూరి, కిరణ్‌కుమార్, రవిచంద్ర, వడ్డే నారాయణస్వామి, ఆంజనేయులు, నిరంజన్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణలో మాట్లాడుతున్న శైలజానాథ్

16లోపు కమిటీలు పూర్తి చేయండి

వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు వచ్చేనెల 16వతేదీలోపు డివిజన్ స్థాయిలో కమిటీల నియామకం చేపడుతున్నట్లు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కమిటీల నియామకం, ప్రయివేట్ మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీలు, 50 డివిజన్ల పరిధిలో కొత్తగా కమిటీలను నవంబర్ 16వతేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి డివిజన్‌కు ఒక అధ్యక్షుడు, నలుగురు ప్రధాన కార్యదర్శులు, నలుగురు కార్యదర్శులు, ఆరుగుగు ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఉంటారన్నారు. అనుబంధ సంఘాలకు సంబంధించి యువజన, మహిళ, విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలను కూడా పూర్తి చేయాలన్నారు. సోషల్ మీడియాకు సంబంధించి డివిజన్‌కు ఒకరిద్దరిని ఎంపిక చేయాలని సూచించారు. వ్యక్తిగత స్వార్థం, రాజకీయాల కోసం కాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల చిత్తశుద్ధి ఉన్న వారిని కమిటీల్లోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. కమిటీలు వేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మోసాలు చేసే వాళ్లు కాకుండా పార్టీకి కమిట్‌మెంట్‌తో పనిచేసే వాళ్లను నియమించాలన్నారు.

మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

డివిజన్ స్థాయిలో 'కోటి సంతకాల సేకరణ'

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా డివిజన్, పంచాయతీ స్థాయిలో 'కోటి సంతకాల సేకరణ' చేపట్టాలని వెంకటరామిరెడ్డి సూచించారు. వైఎస్ జగన్ అధికారంలో ఉన్న సమయంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. కోవిడ్ వంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు అందించామని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యంతో పాటు వైద్యవిద్యను అందుబాటులోకి తేవడం కోసం రూ.8 వేల కోట్లతో ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాలల ఏర్పాటుకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో 2019 వరకు కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మాత్రమే ఉన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ డివిజన్, పంచాయతీల్లో ప్రతి ఇంటికి వెళ్లి సంతకాల సేకరణ చేపట్టాలన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

'ఉపాధి' కూలీలకు పని రోజులు పెంచండి

బుక్కరాయసముద్రం : ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని అయిపోయిన తర్వాత అదనంగా 50 రోజులు పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఎంపిడిఒ సదాశివకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యకాసం మండల కార్యదర్శి నాగలింగయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు పెంచడంతోపాటు పనిముట్లు, అలవెన్స్‌లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వెంకటేష్, గోవిందు, నరసింహులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల బకాయిలు చెల్లించాలి : సిఐటియు

గుంతకల్లు : స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలల బకాయిలు జీతాలు చెల్లించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయవర్ధన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 100 పడకల నుంచి 200 పడకల వరకు అభివృద్ధి చెందిందన్నారు. అయితే కార్మికుల సంఖ్య మాత్రం పెరగడం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న కార్మికులు పని ఒత్తిడితో అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. వెంటనే కార్మికులు అదనంగా కార్మికులను తీసుకుని కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని, నాలుగు నెలల బకాయి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, సుజాత, రాజు, రాము, తదితరులు పాల్గొన్నారు.

'ప్రియదర్శిని' మండల వార్షికోత్సవం

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

పుట్లూరు : మండలంలోని ప్రియదర్శిని మండల సమాఖ్య 21వ వార్షిక మహాసభ సభను శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా 2023-24 వార్షిక మహాసభలో జరిగిన తీర్మాణాలపై సమీక్ష, 2024-25 ఆడిట్ నివేదిక సమర్పణ, 2025-26 కార్యాచరణ ప్రణాళిక, సభ్యత్వం, వాటాధనం రెన్యువల్, జీవనోపాదులు, ఎసిఎల్‌పి, బ్యాంకు లింకేజ్, ఎఫ్‌పిఒ సంఘాలపై చర్చించారు. అనంతరం ప్రతినిధులను ఎంపిక చేశారు. అధ్యక్షురాలిగా నల్లమ్మ, ఉపాధ్యక్షురాలిగా శివమ్మ, కార్యదర్శిగా శివలక్ష్మి, ఉప కార్యదర్శిగా కృష్ణవేణి, కోశాధికారిగా మల్లీశ్వరి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అలివేలమ్మ, ఎపి వీరస్వామి, ఎపిఎం వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి పోటీలు

పుట్లూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి అండర్-17 పోటీలను ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలీబాల్, చదరంగం, యోగా క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ క్రీడాకారులు కీర్తి, ఖ్యాతిని ఘడించాలని కోరారు.

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

టిబి ముక్త భారత్ అభియాన్‌పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్ : స్థానిక ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో టిబి ముక్త భారత్ అభియాన్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిబి సూపర్‌వైజర్లు సత్యనారాయణ, శివకుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీధర్, రవిశంకర్ టిబి వ్యాధిపై వివరించారు. ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామాల్లో పర్యటించి టిబివ్యాధిపై చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి కోనంకి శ్రీధర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీలకు ఇకెవైసి

ఆత్మకూరు : మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలకు ఇకెవైసి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో చేపట్టిన ఇకెవైసి ఎపిఒ వెంటకనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎపిఒ మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతికూలీకి వారి ఫొటోతో ఇకెవైసి చేయించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో పనులు పొందాలంటే ఇకెవైసి తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, బొమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇకెవైసి చేస్తున్న దృశ్యం

సేవతోనే ఆత్మసంతృప్తి

ప్రజాశక్తి-గుత్తి

అనాథలు, వృద్ధులకు సేవ చేయడంతో ఆత్మసంతృప్తి లభిస్తుందని వైసిపి సీనియర్ నాయకురాలు చంద్రగిరి రాధాయాదవ్ అన్నారు. ఆమె మామ, మండల యాదవ సంఘం మాజీ అధ్యక్షులు చంద్రగిరి బాలనారాయణ యాదవ్ వర్థంతిని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని స్వీట్ సేవియర్స్ ఛారిటబుల్ ట్రస్టుకు చెందిన వృద్ధ, అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా వద్ధ,అనాధాశ్రమంకు తన వంతు సేవ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొత్తపల్లి కృష్ణయ్య, రవియాదవ్, రామాంజులురెడ్డి, కేశవులు, ఆశ్రమ నిర్వాహకులు జగన్నాథరావు, సునీత, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న వైసిపి సీనియర్ నాయకురాలు చంద్రగిరి రాధాయాదవ్

నేరాలు ఘోరాలు

అత్యాచారం కేసులో జైలుశిక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరు

మండలంలోని వడ్డుపల్లిలో 2018 జులై 27వతేదీన ఓ వృద్ధురాలి హత్యకేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ అనంతపురం 4వ సెషన్స్ జడ్జి కోర్టు జడ్జి హరిత తీర్పు వెలువరించారు. వృద్ధురాలి హత్యకేసులో ఆత్మకూరు మండలంలోని మదిగుబ్బ మండలం హెచ్.పెద్దన్నకు జైలుశిక్ష, జరిమానా విధించారు. కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ ఎస్.విజయ్ భాస్కర్‌గౌడ్ పర్యవేక్షణలో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎఎస్ఐలు శ్రీనివాసులు, శౌరెడ్డి, కానిస్టేబుల్ షేక్షవలి కలిసి సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. అడిషనల్ పిపి, అప్పటి దర్యాప్తు అధికారి, కోర్టు మానిటరింగ్ సిస్టం విభాగం అధికారులను ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

అంధకారంలో నార్పల వికలాంగుల కాలనీ

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని వికలాంగకాలనీ అంధకారంలో ఉంది. దాదాపు రెండు, మూడు నెలలుగా వీధిలైట్లు లేకపోయినా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి సమయంలో చీకటిలో పాములు, విష కీటకాలు సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఒక్కొక్కసారి విష కీటకాలు కూడా ఇళ్లల్లోకి వస్తున్నాయని అంటున్నారు. అసలే వికలాంగులు కావడంతో విష కీటకాలు దగ్గరకొచ్చిన పారిపోలేని దుస్థితి తమదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి వికలాంగుల కాలనీవాసుల ఇబ్బందులను గుర్తించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులతోపాటు సిపిఎం నాయకులు కుళ్లాయప్ప కోరుతున్నారు.

మాట్లాడుతున్న ఎక్సైజ్ అధికారులు

మద్యం దుకాణాలు తనిఖీ

గుత్తి : ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉప కమిషనర్ నాగమద్దయ్య, ఎక్సైజ్ అధికారి రామ్మోహన్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ కె.ఉమాదేవి శుక్రవారం గుత్తిలో మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎ4 షాపుల తనిఖీలలో భాగంగా గుత్తి ఆర్ఎస్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న మద్యం దుకాణాలను పరిశీలించారు. సురక్ష యాప్ ద్వారా మద్యం బాటిళ్లను స్కాన్ చేశారు. అలాగే మద్యం దుకాణాల లైసెన్సుదారులు, సిబ్బంది, వినియోగదారులకు సురక్ష యాప్ ను మొబైల్లలో డౌన్లోడ్ చేయించారు. మద్యం బాటిళ్లను యాప్ ద్వారా ఎలా స్కాన్ చేయాలో వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్ఐ జి.గోపాల్, హెడ్ కానిస్టేబుల్ సి.వెంకటనారాయణ, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

124 దుకాణాలకు అనుమతులు

అనంతపురం : దీపావళి సందర్భంగా తాత్కాలిక అనుమతులతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 124 దుకాణాలకు అనుమతులు ఇచ్చారు. ఈ సందర్భంగా అగ్నిమాకు శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పక్కాగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణదారులను నడుపుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రమాదాలను నివారించే దిశలో దుకాణాల యాజమాన్యాలు నిబంధనలు పాటించాలని సూచించారు.

రిజిస్ట్రేషన్ చేయించుకోండి

యల్లనూరు : మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తహశీల్దార్ రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా 10,275 మంది రైతులు ఉన్నారని, అందులో కేవలం 2,550 మంది మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఇంకా సుమారు 7,775 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా రంజిత్ కుమార్

రాయదుర్గం : పట్టణంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రంజిత్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరి సమీపంలోని తాటికొండలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రంజిత్‌కుమార్ ఉద్యోగోన్నతిపై ప్రభుత్వ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్‌గా వచ్చారు.

అంగన్వాడీ కేంద్రాల తనిఖీ

శింగనమల : మండల పరిధిలోని పోతురాజుకాలువ అంగన్వాడీ కేంద్రం, సోదనపల్లి బీసీ కాలనీలో ఉన్న మెయిన్ అంగన్వాడీ, ఎస్సీ కాలనీలో ఉన్న మినీ అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ సిడిపిఒ చల్లా లలితమ్మ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న బియ్యం, పాలు, గుడ్లు వంటివి సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కల్పన, అంగన్వాడీ టీచర్లు బి.రత్నమ్మ, టి.నాగేశ్వరమ్మ, బి.సరస్వతి, ఆయాలు రామాంజనమ్మ, అంగన్వాడీ, ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న సిడిపిఒ చల్లా లలితమ్మ

'ఎస్ఆర్ఐటి'కి ఆలిండియా ర్యాంకు

ప్రజాశక్తి-శింగనమల

బుక్కరాసముద్రం మండల పరిధిలోని రోటరీపురం వద్ద ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (స్వయం పాలిత) జాతీయస్థాయిలో మరో విశిష్టతను సాధించింది. దేశవ్యాప్తంగా ఉన్న స్వయం పాలిత ఇంజినీరింగ్ కళాశాలల్లో ఎఐసిటిఇ-ఎడ్యుస్కిల్స్ వర్చువల్ ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు ఎస్ఆర్ఐటికి ఆలిండియా 3వ ర్యాంకు సాధించింది. ఈ ఘనత, గుర్తింపుగా షిమ్లాలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఎడుస్కిల్-కనెక్ట్-25 కార్యక్రమంలో కళాశాలకు అనేక జాతీయ స్థాయి అవార్డులు లభించాయి. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాలు, కళాశాలలు పాల్గొని విద్యా ప్రావీణ్యాన్ని ప్రదర్శించాయి. అదేవిధంగా అధ్యాపక వర్గం విభాగంలో కూడా ఎస్ఆర్ఐటి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భగా కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులను కళాశాల ప్రతినిధి సాంబశివారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.బాలకృష్ణ మాట్లాడుతూ ఎఐసిటిఇ-ఎడు స్కిల్స్ వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొనడం కళాశాలకు గొప్ప అవకాశమన్నారు. ఎస్ఆర్ఐటి అందిస్తున్న నాణ్యమైన విద్యకు ఈ అవార్డులు నిదర్శనమన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల వృత్తి అభివృద్ధికి మరిన్ని అవకాశాలను అందించే దిశగా కృషి కొనసాగిస్తామన్నారు.

పురస్కారం అందుకుంటున్న ఎస్ఆర్ఐటి ప్రతినిధులు

అనంత మెడికల్ కళాశాలకు పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు మంజూరు

ప్రజాశక్తి - అనంతపురం

అనంత మెడికల్ కళాశాలకు 15 పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు మంజూరయ్యాయి. అందులో మూడు విభాగాలకు ముందు ఉన్న సీట్లకు అదనంగా 12 సీట్లు పెంచబడ్డాయి. కొత్తగా 3 హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు మంజూరు చేయబడ్డాయి. పీజీ సీట్లు మంజూరు చేయడంపై ఆసుపత్రి మెడికల్ కళాశాల వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

'కెఎస్ఆర్'లో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపి అంబికా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నగరంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ఒ ప్లాంట్‌ను ఎంపి అంబికా లక్ష్మీనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 1,500 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలకు తాగునీటి సౌకర్యం అత్యవసరమని తెలుసుకున్న తర్వాత ఎంపీ నిధులు రూ.5 లక్షలు కేటాయించి ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఇకపై విద్యార్థులు నీటి కోసం ఇబ్బంది పడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రసాద్‌బాబు, అనంతపురం మండల విద్యాధికారిణి లక్ష్మీదేవి, ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణస్వామి, ఆంజనేయులు, నాయకులు స్వామి దాసు, పరమేష్, సత్యరామ్, నరసింహులు, కృష్ణయ్య , ఆదినారాయణ, ప్రజలు పాల్గొన్నారు.

నైపుణ్యాల పెంపునకు శిక్షణ తరగతులు ఉపయోగం

సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్

ప్రజాశక్తి-రాయదుర్గం

పాత్రికేయులు తమ వృత్తిలో నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని రాష్ట్ర సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాయదుర్గంలోని తృప్తి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా, రాయదుర్గం శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన గ్రామీణ విలేకరుల రెండు రోజుల పున:శ్చరణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం గ్రామీణ స్థాయికి విస్తరించిందన్నారు. మంచి వార్తను ప్రజెంట్ చేసేందుకు ఉపయోగించాల్సిన భాష, పరిమితి, నైతిక నిష్ట, మానవ వనరుల పెంచుకునేందుకు పున:శ్చరణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. డిజిటల్, సోషల్ మీడియాలో వచ్చే వార్తల తేడాను చూడాలని వాటికి మోటివేషన్ ముఖ్యమన్నారు. అయితే పబ్లిక్ ఆర్డర్ భంగం కలిగించేలా వార్త ఉండరాదన్నారు. భావవ్యక్తీకరణకు స్వేచ్ఛకు పరిమితి ఉందని, దానిని దాటినప్పుడు చట్టపరమైన చర్య తీసుకోబడుతుందన్నారు. చెడును చెడు అని చెప్పేలా కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె జిల్లా గౌరవాధ్యక్షులు భోగేశ్వరరెడ్డి, అధ్యక్షులు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆయుఫ్, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పురుషోత్తం కుమార్, చలపతి, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌ఛార్జి విజయ్ కుమార్‌రెడ్డి, ఎఐ ట్రైనర్ విజయ్‌కుమార్ కుర్ర, రాయదుర్గం శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కమలాక్షుడు, గురురాఘవేంద్ర ప్రసాద్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్

31న ఒసి విద్యార్థి యువగర్జన మహాసభ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

నగరంలోని లలితకళా పరిషత్‌లో ఈనెల 31వ తేదీన నిర్వహించనున్న ఒసి విద్యార్థి యువజన గర్జన మహాసభను విజయవంతం చేయాలని ఒసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్రా జయవర్ధన్‌రెడ్డి, ఒసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజునాథ్ చౌదరి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఓసిలలో కూడా పేదవారు ఉన్నారని, అత్యంత పేదరికంతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఓసిలు వలసలు పోతున్నారని తెలిపారు. వీటన్నింటిపై చర్చించడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, మేధావులు ఈ సభకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఒసి విద్యార్థులు, యువత హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి అల్లె మాధవరెడ్డి, నాయకులు సురేష్ రాయల్, కేశవరెడ్డి, ఆదికేశవరెడ్డి, ఆదినారాయనరెడ్డి, సాహిద్ అఫ్రిది, శ్రీకాంత్, ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU
O.S. No: 84/2024
Between:
Katika Aslam S/o Late K.Usman Sab, Business, R/at D.No.11-131-1, Madar Sab Street, Tadipatri Town, Ananthapur Dist ...**Plaintiff**
And
Shaik Kaagaj Khaja (Died) by his L.Rs 1.Shaik Kaagaj Shabaaz
2.Shaik Kaagaj Shakeel ...**Defendants**
NOTICE TO THE DEFENDANT NO:2
Shaik Kaagaj Shakeel S/o Late Shaik Kaagaj Khaja, Muslim, R/at D.No.19-739, Rani Nagar, Old Town, Anantapuramu.
పై నెంబరు కేసులో 2 వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 04-11-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(By the Order of Court)
N.P.SREENIVASULU,
Advocate, Ananthapuramu,
Cell: 9440753607

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE ANANTHAPURAMU
I.A.No: 97/2025 in O.S.No: 371/2018
Between:
K.Chandrasekhar, S/o K.Lakshmanna, R/at Akuthotapalli Village, Anantapur Rural & District ...**Petitioner /Plaintiff**
And
M. Mohan ...**Respondant /Defendant**
NOTICE TO THE RESPONDANT
M.Mohan, S/o Rama Krishna, R/at D.No:3-221, Kuchivaripalli village, Yellanur mandal, Anantapur District.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 23-10-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(By the Order of Court)
N.C.SREENIVASULU,
Advocate, Ananthapuramu,
Cell: 8142422135

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE ANANTHAPURAMU
I.A.No: 173/2024 in O.S NO: 84/2024
Between:
Katika Aslam S/o Late K.Usman Sab, Business, R/at D.No.11-131-1, Madar Sab Street, Tadipatri Town, Ananthapur Dist ...**Petitioner /Plaintiff**
And
Shaik Kaagaj Khaja (Died) by his L.Rs 1.Shaik Kaagaj Shabaaz 2.Shaik Kaagaj Shakeel ...**Respondants /Defendants**
NOTICE TO THE RESPONDANT NO:2
Shaik Kaagaj Shakeel S/o Late Shaik Kaagaj Khaja, Muslim, R/at D.No.19-739, Rani Nagar, Old Town, Anantapuramu.
పై నెంబరు కేసులో 2 వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 04-11-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(By the Order of Court)
N.P.SREENIVASULU,
Advocate, Ananthapuramu,
Cell: 9440753607

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE ANANTHAPURAMU
(Application for Succession Certificate in favour of the petitioners for debts and securities of deceased Bodimalla Eswar Reddy)
S.O.P.No. 12/2025
Between:
1.Bodimalla Sumanasree, aged 14 years D/o. Bodimalla Eswar Reddy
2.Bodimalla Puneeth Kumar Reddy, aged 11 years S/o. Bodimalla Eswar Reddy,
Both the petitioners are minors, Rep. by Guardian, maternal grandfather, Kummathi Narayana Reddy, S/o. Kummathi Hanumantha Reddy, Nakkalapalli Village, Beluguppa Mandal, Ananthapuramu District. Now Residing at P. Narayanapuram Village, Kuderu Mandal, Ananthapuramu District. ...**Petitioners**
And
1. Bodimalla Obi Reddy, S/o. Late B.Naganna, cultivation.
2. Smt. Bodimalla Thippamma, W/o. Bodimalla Obi Reddy,
Both are Residing at Nakkalapalli village, Beluguppa Mandal, Ananthapuramu District. ...**Respondents**
ప్రకటన
పై నెంబరు కేసులో బోడిమల్ల ఈశ్వర్ రెడ్డి మరియు బోడిమల్ల సువర్ణ చనిపోయి నందు వలన వారికి రావలసిన Shriram Life Insurance company limited Ananthapuramu మొత్తమును తీసుకొనుటకు పై కోర్టులో అర్జీదారులు Succession Certificate కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరి కేసు 14-11-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో స్వతహాగానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపు కొనవలెను. లేని యెడల పై కేసు అర్జీదారులు తరుపున కోర్టువారు తీర్మానించెదరని తెల్పిడమైనది.
SCHEDULE
A sum of 7,68,300-00 (Rupees Seven Lakhs Sixty Eight Thousand Three Hundred only) is lying with Shriram Life Insurance Company Limited, in a Non-ULIP Policy vide No.NP012203512538 in the name of deceased Bodimalla Eswar Reddy at Anantapur.
(By the Order of Court)
K.SREENIVAS REDDY,
Advocate, Ananthapuramu,
Cell No: 98482 26646

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE , GOOTY
H.M.O.P.No. 78/2024
Between:
Kakarla Babaiah, ...**Petitioner**
And
M.Haseena, ...**Respondent**
NOTICE TO RESPONDENT
M.Haseena, W/o Kakarla Babaiah, D/o M.Mahaboob, Residing at D.No 2/122, Obulapuram Village, Putluru Mandal, Anantapuramu Dist.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తము 27-10-2025వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
P.GOPAL RAO,
Advocate, Ananthapuramu,
Cell No: 9849429739

IN THE COURT OF THE Ist Addl. JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S. No: 956/2024
Between:
G.Rajyalakshmi ...**Plaintiff**
And
Muntimadugu Suresh kumar ...**Defendant**
NOTICE TO THE DEFENDANT
Muntimadugu Suresh kumar S/o Late M.Gopal, R/o D.No:N2-15H, Shilpa Lepakshi Nagar, Kadiri road, Anantapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 11-12-2025వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
E.SAINATH,
Advocate, Ananthapuramu,

ఆడపిల్లల పురోగతి దేశ ప్రగతికి సోపానం

డిఎంహెచ్ఒ డాక్టర్ ఇబి దేవి

ప్రజాశక్తి-అనంతపురం

ఆడపిల్లల అభివృద్ధే దేశ ప్రగతికి సోపానం అని డిఎంహెచ్ఒ ఇబి దేవి సూచించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవం సందర్భంగా శుక్రవారం అనంతపురంలోని డిఎంహెచ్ఒ కార్యాలయం ఆవరణం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిఎంహెచఒ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీగా వచ్చి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కావున ఆడపిల్లల విద్య, ఆరోగ్యం, భద్రత, సమానత్వం, హక్కులపై అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నారాయణస్వామి, జయలక్ష్మి, కార్యాలయ ఎఒ గిరిజా మనోహర్‌రావు, డెమో నాగరాజు, హెచ్ఇఒ త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఇఒలు గంగాధర్, విజయభాస్కర్, వెంకటేష్, కిరణ్, వివిధ కళాశాల నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

పామిడి : స్థానిక ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ సెంటర్‌లో అంగన్వాడీ టీచర్ ప్రేమకుమారి ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ప్రేమకుమారి, జెఎల్ నారాయణమ్మ, జ్యోతి, నారాయణమ్మ మాట్లాడుతూ 18ఏళ్లలోపు వయసు ఉన్న పిల్లలు కిషోరీ వయస్సులో ఉంటారన్నారు. తల్లిదండ్రులు అమ్మాయిలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటామో అబ్బాయిలను కూడా అంతే జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఆడపిల్లలు 18ఏళ్ల దాటిన తర్వాత పెళ్లి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని నరసాపురం జెడ్పీహెచ్ హైస్కూల్‌లో బాలికలకు శనివారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఎంఇఒ ఓబుళపతి, జడ్పీహెచ్ హైస్కూల్ నరసాపురం ప్రధానోపాధ్యాయులు సోఫియా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయ కలిసి బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, వ్యక్తిగత పరిశుభ్రత, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ ఇబి దేవి

పామిడి, పెద్దపప్పూరు మండలాల్లో బాలికల సంరక్షణ, బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న వక్తలు

సిపిఆర్ చేస్తున్న హెల్త్ ఆఫీసర్

సిపిఆర్‌పై అవగాహన

బ్రహ్మసముద్రం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అఫ్తాబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కెజిబివి పాఠశాలలో సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణిఎస్తేర్ మాట్లాడుతూ సిపిఆర్ అంటే కార్డియోపల్మోనరీ రిసిసిటేషన్ అన్నారు. ఎవరైనా వ్యక్తికి అకస్మాత్తుగా గుండె ఆగిపోయినప్పుడు, మెదడు, ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తాన్ని ప్రసరింపజేయడానికి ఇది ఒక ప్రాణాన్ని రక్షించడంలో సహాయ పడుతుందన్నారు. సిపిఆర్ చేశాక వెంటనే సమీపంలో ఉన్న పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామలక్ష్మి, ఫార్మాసిస్ట్ మహేష్, ల్యాబ్ టెక్నీషియన్ పవన్‌కుమార్, ఆశా కార్యకర్తలు రామలక్ష్మి, ప్రేమక్క, తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'పై సెమినార్

అనంతపురం : నగరంలోని బాలాజీ పీజీ కళాశాల (ఎంబిఎ)లో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' అనే అంశంపై నిర్వహించిన సెమినార్ విజయవంతమైంది. ఇందులో భాగంగా విద్యార్థుల్లో వస్తు సేవల పన్నుపై అవగాహన, సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ విధానాలను నేర్పించడం వంటి వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.సుబ్బారావు, విభాగాధిపతి ఎస్.రాఘవేంద్ర, అధ్యాపకులు పి.ఉమేష్, జి.శివకుమార్, ఎస్.అయేషా, ఎం.సుమలత, ఎస్కె ఎర్రిస్వామి, సి.కీర్తన, బి.సునీత, హారిక, తదితరులు పాల్గొన్నారు.

'కోడింగ్' ప్రాముఖ్యతపై అవగాహన

ప్రజాశక్తి-అనంతపురం

నేటి సాంకేతిక యుగానికి పునాది అయిన కోడింగ్‌పై అవగాహన పెంచుకోవడం ద్వారా సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని ఐబిఎం ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ టీమ్ లీడర్ వినయ్‌కుమార్ సూచించారు. ఈమేరకు శుక్రవారం అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో కోడ్ క్రాఫ్టర్స్ క్లబ్‌ను ప్రారంభించి క్లబ్ లోగో, పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడింగ్ ద్వారా మొబైల్ యాప్‌లు, వెబ్‌సైట్లు, గేమ్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీలను అభివృద్ధి చేయవచ్చన్నారు. భవిష్యత్తులో ప్రతిరంగంలోనూ కోడింగ్ పరిజ్ఞానం అవసరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణ నియామకాలు, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు ఎం.సురేంద్రనాయుడు, నైపుణ్యాభివృద్ధి విభాగం ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్లు వివిఎస్ కీర్తన, శృతి, ఉదయ స్వప్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పుట్లూరు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఏడుగురు విద్యార్థులు రాజమహేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి పథకాలను సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్ తెలిపారు. బాక్సింగ్ పోటీలో ప్రత్యూష వెండి పతకం, భార్గవి రజక పథకం, ఉష క్రీడల్లో జగన్మోహన్‌రెడ్డి, కార్తీక్, అలీఫ్‌కుమార్ వెండి పథకాలు, మధుకిరణ్, మణికంఠారెడ్డి రజక పథకాలను సాధించినట్లు పథకాలను సాధించినట్లు తెలిపారు. ఆయా విద్యార్థులను పుట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఎంఇఒలు శ్రీదేవి, ప్రేమ్‌కుమార్, పిఇటి శ్రీనివాసులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ఉత్తమ వ్యక్తిత్వ వికాస ట్రైనర్‌గా పవన్‌కుమార్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ (టిటిటిడబ్ల్యూఎస్)లో యుటిఎఫ్ బుక్కరాయసముద్రం మండల ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్ చింతకుంట పాల్గొని ఉత్తమ వ్యక్తిత్వ వికాస మోటివేషనల్ స్పీకర్‌గా ఎంపికయ్యారు. ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ సంస్థ సెప్టెంబరులో ఆన్‌లైన్‌లో నిర్వహించిన మూర్తిమత్వ వికాసం, మోటివేషనల్ అంశాలపై నెల రోజుల పాటు శిక్షణ పొందిన 241 బ్యాచ్‌కు చెందిన 120 మంది ట్రైనర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ మోటివేషనల్ ట్రైనర్‌గా సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్‌వివి రమణయ్య, బుక్కరాయసముద్రం మండల విద్యాశాఖ అధికారులు నవీదా బేగం, లింగానాయక్, తదితరులు పవన్‌కుమార్‌ను అభినందించారు.

ఉద్యానవన పంటలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న అధికారులు

కళ్యాణదుర్గం రూరల్ : కంబదూరు మండలంలోని ఓబగానిపల్లి గ్రామంలో శుక్రవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఉల్లి, మామిడి, టమోటా, కర్బూజా, సపోటా, మిరప వంటి ఉద్యానవన పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. పైరు దశలో ఉన్నప్పటి నుంచి పూత, కాయ దశల్లో ఉన్నపుడు క్రమక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులను వివరించారు. ఏ సాగులో ఉంటే ఆ పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలనే విషయాలను క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం లక్ష్మీదేవమ్మ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త యుగంధర్, ఉద్యానవన శాఖాధికారిణి గౌసియా, అగ్రికల్చర్ అసిస్టెంట్ గాయత్రి, రైతులు పాల్గొన్నారు.

'పివికెకె'లో ప్రాంగణ నియామకాలు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురంలోని పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బెంగళూరుకు చెందిన ప్రసిద్ధ సంస్థ కోజెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాంగణ నియామకాలు చేపట్టినట్లు ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020, 2021, 2022, 2023, 2024, 2025 పాస్ అవుట్ బ్యాచ్‌లకు చెందిన బిటెక్, డిగ్రీ, ఏదైనా పీజీ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి రూ.2.5 లక్షల నుంచి రూ.3లక్షల వరకూ వేతనంతో ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. శనివారం కూడా ఇంటర్వ్యూలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

24 నుంచి చేనేత అధ్యయన యాత్ర

ప్రజాశక్తి-అనంతపురం

ఎపి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24, 25వతేదీల్లో నిర్వహించనున్న చేనేత అధ్యయన యాత్రలో చేనేత కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం అధ్యక్ష, కార్యదర్శి శ్రీరాములు, పామిశెట్టి గోవిందు పిలుపుఇచ్చారు. శుక్రవారం స్థానిక నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ యాక్ట్‌ను కఠినంగా అమలు చేయాలని, చేనేతకు ప్రసిద్ధి చెందిన ధర్మవరంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, నేతన్న నేస్తం కింద రూ.25వేలు ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు రూ.2వేల కోట్ల కేటాయించాలని, 50ఏళ్లు నిండిన గుర్తింపు కార్డు కలిగిన కార్మికులకు (భార్యాభర్తల)కు పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో అక్రమంగా అమలౌతున్న ఎన్‌హెచ్‌డిసి యార్ సబ్సిడీ డిపోలకు రద్దు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన చేనేత కార్మికులకు 200 యూనిట్ ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని, జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేనేత సొసైటీలకు పర్మిషన్ ఇచ్చి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. వీటితోపాటు అనేక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మండలస్థాయి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-బెలుగుప్ప

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-17 మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీలను టిడిపి నాయకులు మల్లికార్జున ప్రారంభించగా వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడు బాల, బాలికలు జట్లు పాల్గొన్నాయి. ఇందులో బాలుర విభాగంలో నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండ్లపల్లికి చెందిన బాలురు రెండోస్థానంలో నిలిచారు. బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలురు మూడో స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం ప్రథమ స్థానం, కెజిబివి ద్వితీయ స్థానం సాధించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, స్పోర్ట్ కోఆర్డినేటర్, పీడీ గోపాల్‌రెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్ రుద్రయ్య, పీడీ రాఘవేంద్ర, పిఇటి అనిత, పీడీ మల్లోబన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులు